RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 285 పేజీలు - 08 ఆదివారం 07 సెప్టెంబర్ 2025

## 17న కంటోన్మెంట్ పార్కులో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 06:-** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని (17న) రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన శనివారం బర్కత్‌పురాలోని పార్టీ నగర శాఖ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పార్కులో దివంగత మాజీ ప్రధాని ఎబి వాజ్‌పేయ్ విగ్రహాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆవిష్కరించనున్నందున ఏర్పాట్లపై వారు చర్చించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2022 సంవత్సరం నుంచి కేంద్ర పర్యాటక శాఖ అధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నది. 2022, 2023 సంవత్సరాల్లో కేంద్ర హోం మంత్రి అమీత్ షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత ఏడాది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఏడాది కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరుకానున్నారు.

# బై.. బై.. గణేషా

## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహా గణపతి..




### బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం

ఖైరతాబాద్ మహా గణనాథుడి నిమజ్జన మహోత్సవం ఘనంగా ముగిసింది. తొమ్మిది రోజులుగా విశేష పూజలందుకున్న బడా గణేషునికి జయ జయధ్వానాలతో ఘనంగా వీడ్కోలు పలికారు భక్తజనులు.

2లో

# ట్రంప్‌కు మోడీ మరో షాక్?


### - ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 06:** అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా మిగతా2లో...

## ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

- ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 06:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్క రించారు. ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ మిగతా2లో...



## కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

- కాళేశ్వరంతో కమిషన్లు లాగారు
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

2లో

## రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించాకే శ్లాబులు

### జిఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ

### ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి



2లో



## ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

### కెటిఆర్, హరీష్ రావులతో మంతనాలు

**తొలి అక్షరం/గజ్వేల్,సెప్టెంబర్6:** భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు-చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ-ఆర్, హరీష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ- అయిన విషయం తెలిసిందే. మిగతా2లో...

## ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

### - కోటి రూపాయల కలశం తస్కరణ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 06:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చే వారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ-వీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా

మిగతా2లో...

## మాతృభాషతో చదువు, ఉద్యోగాల అనుసంధానం

### అప్పుడే ఇంగ్లీష్ వ్యామోహం తగ్గతుంది

### తూమాటి దోణప్ప వర్దంతి కార్యక్రమంలో వెంకయ్య



**తొలి అక్షరం/విజయవాడ, సెప్టెంబర్ 06:** చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మిగతా2లో...

## 35లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూ



### ఏళకలుగా లడ్డూ కోసం యత్నిస్తున్న దశరథ గౌడ్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్6:** తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన బాలాపూర్ లడ్డూ వేలం పాట ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. మిగతా2లో...

# బై.. బై.. గణేషా



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 06:-** హైదరాబాద్ నగరంలో గణేష్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగుతోంది. దారులన్నీ గణపయ్య విగ్రహాలతో హుస్సేన్ సాగర్ వైపు పయనమయ్యాయి. గణపయ్య భక్తులు ఆటపాటలతో శోభాయాత్రాలో పాల్గొంటున్నారు. గణేష్ నిమజ్జనం వేళ నగరమంతా సందడి వాతావరణం నెలకొంది. నగరంలో అత్యంత విశిష్టత కలిగిన ఖైరతాబాద్ మహా గణపతి శోభాయాత్ర ఈ ఉదయం ప్రారంభమైన విషయం తెలిసిందే. వేలాది మంది భక్తులు శోభాయాత్రలో పాల్గొనగా బడా గణేషుడు హుస్సేన్ సాగర్ కు తరలివెళ్లాడు.గణేష్ శోభా యాత్ర కన్నుల పండుగగా జరిగింది. భగభగ మండుతున్న భానుడి ని కూడా లెక్కచేయకుండా బడా గణేష్ శోభాయాత్రలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల కోలాహలం మధ్య గణనాథుడు ఎన్టీఆర్ మార్గంలోని క్రేన్ నంబర్ 4 వద్దకు చేరుకున్నారు. అన్ వెల్డింగ్ పనుల అనంతరం ఖైరతాబాద్ మహా గణపతి గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. బై బై గణేషా అంటూ భక్తులు వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

## ట్రంప్‌కు మోడీ మరో షాక్?

(మొదటి పేజీ తరువాయి)

యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు-ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు- తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు- ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

(మొదటి పేజీ తరువాయి)

భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ... ఆగస్టు 2న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్సల్‌లో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దుస్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు- నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు. అప్పుడు నిర్లక్ష్యం కారణంగా పోలీసులను కూడా సస్పెండ్ చేశారు. ఇప్పుడు దొంగతనం సంఘటన వెలుగులోకి వచ్చింది.

## ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు- తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు- సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు- సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు- తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావే శాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు. తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరిం చుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత

### - అపోలోకు తరలించి చికిత్స

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్6:** సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను జూబ్లీహిల్స్ అపోలో ఆసుప్రతికి తరలించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు- వైద్యులు వెల్లడించారు. శ్రీశైలం దర్శనం కోసం వెళ్లిన ఆయన శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ఆయన్ను జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులంతా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నా రు.శుక్రవారం నగరానికి చేరుకున్న ఆయన హైదరాబాద్ జోన్ సీబీఐ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

# రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించాకే శ్లాబులు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 06:-** జీఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జీఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు- తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు.ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ- కొత్త రేట్లు- సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

## మాతృభాషతోచదువు, ఉద్యోగాల అనుసంధానం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. తద్వారా మన మాతృభాషను పరిరక్షించు కుని, ముందుతరాలకు సగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్ధంతి సందర్భంగా విజయ వాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్తలైన చెన్నపురి తెలుగు అకాడమీ సభ్యులు తూమాటి సంజీవరావు, తిరునగరి భాస్కర్‌తో పాటు- పుస్తకం లోని వ్యాసాలు అందించిన రచయితలకు అభినం దనలు తెలిపారు. మన జీవన విధానంలో మాతృభాష ఆయువుపట్టు- అని.. తెలుగు సంప్రదా యాలను పునరుజ్జీవం చేయాలని పిలుపునిచ్చారు. జానపద సాహిత్యం మొదలుకుని, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి తదితర విభాగాల్లో ఆచార్య దొణప్ప చేసిన కృషి మహోన్నతమైందని... సాహితీ సవ్యసాచిగా, సాహితీ కృషీవలుడిగా పేరు పొందారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా దొణప్పని నియమించిన సందర్భంలో తాను అప్పటి సీఎం ఎన్టీఆర్‌ను ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినం దించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది మహనీయుల కృషి ఫలితంగా... కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చినా, తెలుగు వెలుగులు భావితరాలకు అందకపోవడం విచారకర మని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన తెలుగు హోదా ఫలాలు భవిష్యత్ తరాలకు అందేందుకు తెలుగు వారంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గణేష్ ఉత్సవాల బందోబస్తు ఓ అనుభవం

### ● ఏ పండగ అయినా తొక్కిసలాట రాకుండా చూస్తాం ● ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్



**తొలి అక్షరం/హైదరాబద్, సెప్టెంబర్ 06:-** గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం 13వ సారి అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నాలుగో సారి అని సివి ఆనంద్ తెలిపారు. శనివారం నేషనల్ పోలీస్ అకాడమీ నుండి 170 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్‌తో ముఖాముఖిగా మాట్లాడారు. సివి ఆనంద్ హైదరాబాద్ నగరంలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తన అనుభవాన్ని పంచుకున్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన, విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, అందుకే పండుగల నిర్వహణ చాలా ముఖ్యమని వివరించారు. గణేష్ ఉత్సవాలకు పోలీసులు బందోబస్తు ఎలా నిర్వహిస్తారో వివరిస్తూ, ఈ ఏడాది నిమజ్జనం కోసం చివరి రోజున సుమారు 25,000 విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని ఆనంద్ పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఈ ఉత్సవానికి ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా భద్రత కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు. గణేష్ ఉత్సవం, మిలాద్ ఉన్ నబీ, బోనాలు, దసరా నవరాత్రులు, హనుమాన్ ర్యాలీ, శ్రీ రామనవమి ర్యాలీ వంటి పండుగల సందర్భంగా తొక్కిసలాటలు జరగకుండా హైదరాబాద్ పోలీసులు తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళిక, సన్నాహాలు, వ్యూహాలు మరియు ఇతర చర్యల గురించి ఒక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆన్‌లైన్ అనుమతి ఫారాలు, విగ్రహాలకు జియోట్యాగింగ్, డ్రోన్‌లు, యాప్‌లు, సిసిటివిల వాడకం, అలాగే మల్టీ-ఏజెన్సీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వంటి సాంకేతికతను పోలీసులు ఎలా వినియోగిస్తున్నారో కూడా కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రామ్ నివాస్ సేపట్, ఐపీఎస్, కల్మేశ్వర్ సింగేన్వార్, ఐపీఎస్ మరియు పుష్ప, డీసీపీ, పాల్గొన్నారు.

## 35లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూ

(మొదటి పేజీ తరువాయి)

దీన్ని కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. వేలంలో 38 మంది భక్తులు పాల్గొన్నారు. గతేడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గతేడాదికంటే ఈసారి లడ్డూ ధర రూ.4.99 లక్షలు అధికంగా పలికింది. లడ్డూ విజేత దశరథగౌడ్‌ను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సన్మానించింది. 'బాలాపూర్ లడ్డూ అంటే నాకు చాలా ఇష్టం. ఆరేళ్లుగా దీని కోసం ప్రయత్నిస్తున్నా. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ లడ్డూ దక్కింది. ఎంతో సంతోషంగా ఉందని దశరథగౌడ్ పేర్కొన్నారు. బాలాపూర్ గణేశు డి లడ్డూ కోసం ఆరేళ్లుగా ప్రయత్నిస్తున్నాని లడ్డూ విజేత లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ గణేశుడి లడ్డూ దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. బాలాపూర్ గణేశ్ అంటే తనకు చాలా ఇష్టమని, గత కొన్నేండ్ల నుంచి ఇక్కడికి వస్తున్నట్లు- పేర్కొన్నారు. ఇవాళ ఆ భగవంతుడు నాకు లడ్డూను దక్కించాడు.. చాలా సంతోషంగా ఉందని లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. లడ్డూ విజేత దశరథ గౌడ్‌ను ఉత్సవ కమిటీ- సన్మానించింది. రూ. 35 లక్షల నగదును ఉత్సవ కమిటీకి దశరథ గౌడ్ అందించారు. రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న బాలాపూర్ గణేశుడి లడ్డూ మరోసారి భారీ ధర పలికింది. గత రికార్డులను బ్రేక్‌చేస్తూ వేలం పాటలో రూ.35 లక్షలకు కర్మాన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇది గతేడాదికంటే రూ. 4.99 లక్షలు అధికం. 2024లో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితికి చెందిన కొలను శంకర్ రెడ్డి రూ.30.01 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ గణేశుడి ఊరేగింపు తర్వాత గ్రామంలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించారు. ఇందులో మొత్తం 38 మంది పాల్గొన్నారు. వారిలో ఏడుగురు స్థానికేతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. లడ్డూవేలం తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

## కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

### ● కాళేశ్వరంతో కమిషన్లు లాగారు ● రాష్ట్రాన్ని అప్పల కుప్పగా చేసారు ● మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



**తొలి అక్షరం/వనపర్తి,సెప్టెంబర్6:** కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు- బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఫ్రెషర్స్ డే సంబరాలు

**జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్...**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 6:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఇంద్రనగర్, గిరిజన భవన్ లో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల కోసం 70 ఎకరాలు స్థలం కేటాయించడం జరిగింది. అన్ని వసతులతో కొత్త భవనం నిర్మించబోతున్నామని తెలిపారు. హాస్టల్లో విద్యార్థుల కష్టాలు తెలుసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. ఎంపీ పోరికా బలరాం నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ యూనివర్సిటీలకు ఆర్థిక స్తోమత లేని గ్రామీణ ప్రాంత విద్యార్థులే ఎక్కువగా వస్తున్నారు. వారికి సరైన భవిష్యత్ కల్పించేలా బోధన ఉండాలి. ఆర్థిక స్తోమత ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన వారు మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంచుకొని ప్రైవేటు యూనివర్సిటీల వైపు వెళ్లిపోతున్నారు. వారితో ఎదురయ్యే పోటీని ప్రభుత్వ వర్సిటీల విద్యార్థులు ఎదుర్కోవాలంటే డిమాండ్ ఉన్న కోర్సులనే మనం బోధించాల్సి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్, జేఎన్టీయూహెచ్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ బి బాలు నాయక్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు ధర పలికిన శివాజీ యూత్ వినాయకుని లడ్డూ వేలం

**రూ.1 లక్షల 57 వేలకు దక్కించుకున్న భక్తులు రమేష్ బ్రదర్స్.**

**లడ్డు వేలం పాటలో అదరగొట్టిన రమేష్ బ్రదర్స్**

**మోత్కూల గూడ శివాజీ యూత్ వినాయకుని కమిటీ సభ్యుల చేతుల మీదుగా పెద్ద లడ్డు అందచేత**



**తొలి అక్షరం/నందిగామ, సెప్టెంబర్ 06:** షాద్ నగర్ నియోజకవర్గం లోని ఇప్పటివరకు చూస్తే గణపతి నిమర్జనాలకు సంబంధించి లడ్డూ వేలం పాటలో అత్యధికంగా గ్రామ స్థాయిలో నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామ పంచాయితీలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పెద్ద లడ్డు గ్రామ రికార్డు సృష్టించింది. శివాజీ యూత్ వినాయకుని కమిటీ ఆధ్వర్యంలో అత్యంత నియమనిష్ఠలతో భక్తి ప్రపత్తులతో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు, గణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చే నిమజ్జన ఉత్సవాల సందర్భంలో నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు అందుకున్న పెద్ద లడ్డు గ్రామ రికార్డు స్థాయిలో 1లక్షల 57/-వేల రూపాయలకు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జెట్ట రమేష్, మాజీ ఉపసర్పంచ్ జెట్ట శివయ్య టిఆర్ఎస్ పార్టీ నాయకులు దక్కించుకున్నారు. పెద్ద లడ్డును గ్రామ వినాయకుని కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. పెద్ద లడ్డును వేలంపాటలో దక్కించుకున్న రమేష్ బ్రదర్ కి వారు అభినందనలు తెలియజేశారు. అనంతరం వినాయకుని నిమర్జనం ఆటపాటలతో ఘనంగా నిర్వహించి వినాయకుని గంగమ్మ ఒడిలోకి సాగతోలారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ వినాయక కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా భువనగిరి దివ్య ఫంక్షన్ హాల్లో ప్రజా సదస్సు ... కరపత్రం ఆవిష్కరణ

**సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్. సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కేంద్రంలో శనివారం రోజు సిపిఎం కార్యాలయంలో సెప్టెంబరు 9న భువనగిరిలోని దివ్య ఫంక్షన్ హాల్లో జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎంఎ ఇక్బాల్, మోరీగాడి రమేష్ లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం జాకిర్దారులకు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన గెరిల్లా పోరాటమని బానిసత్వంలో మగ్గుతున్న రైతాంగాన్ని, ప్రజలను ఐక్యం చేసి దాదాపు మూడు వేల గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత పోరాటమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న కాలంలో భూస్వాములకు జాకీర్దారులకు అనుకూలంగా ఉండి సాయుధ పోరాటానికి వ్యతిరేకంగా పనిచేసిన ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ బిజెపి ఇప్పుడు ఓట్ల కోసం ఈ పోరాటాన్ని మతాల మధ్య ఘర్షణగా చిత్రీకరిస్తున్నారని బిజెపి ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వాస్తవాలను వక్రీకరిస్తున్న బిజెపి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రజల మధ్యకు తీసుకు వెళ్లడం కోసమే సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 9న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ప్రజా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యకమ సిపిఎం నాయకులు ఘనగాని మల్లేశం, మోరిగాడి అశోక్, మొరిగాడి అంజయ్య,ఎండి ఖలీల్ ,ఎండి మతిన్, ఘనగాని రాజు, మొరిగాడి లక్ష్మణ్, బర్ల సిద్ధులు, ఎర్ర రాజు, కాసుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ మీడియేటర్లు చురుకైన పాత్ర పోషించాలి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 6:** తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ద్వారా మీడియేషన్ లో నిపుణులైన న్యాయకోవిదుల ద్వారా మూడు రోజుల శిక్షణ పొందిన కమ్యూనిటీ మీడియేటర్లు తమ వద్దకు వచ్చిన కమ్యూనిటీ వివాదాలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించాలని మహబూబాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి పిలుపునిచ్చారు. శనివారం న్యాయమూర్తి కమ్యూనిటీ మీడియేటర్లతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనిటీ మీడియేటర్ల శిక్షణ ముగిసి చాలా కాలమైనప్పటికీ ఇంకా మహబూబాబాద్ జిల్లాలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు ఏర్పాట్లు జరగలేదన్నారు. దీనికి సమాధానంగా గార్ల, మహబూబాబాద్ పట్టణంలో త్వరలోనే సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు కమ్యూనిటీ పెద్దలు న్యాయమూర్తికి తెలిపారు. తిరిగి న్యాయమూర్తి మాట్లాడుతూ కమ్యూనిటీ పెద్దల మాటకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుంది కాబట్టి ప్రజలకి వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా బాల్యవివాహాలను నిరోధించటం, గంజాయి వంటి మహమ్మారులకు వ్యతిరేకంగా అవగాహన కల్పించాలని కోరారు. 18 సంవత్సరాల వయస్సు లోపల బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఫోక్సో చట్టం కఠినంగా శిక్షిస్తుందని ఈ విషయంలో యువతకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

# గురువు అంటే మార్గదర్శకుడు, నిపుణుడు లేదా ఉపాధ్యాయుడు

- **ఘనంగా ఉపాధ్యాయ(గురువు) దినోత్సవ వేడుకలు**
- **ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు**
- **తమ కుంగ్ ఫు గురువు మాస్టర్ అహ్మద్ ఖాన్‌ను ఘనంగా సన్మానించిన కుంగ్ ఫు విద్యార్థులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 06:** గురువు అంటే మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యాయుడు అని, సాంప్రదాయకంగా, గురువు శిష్యుడికి లేదా విద్యార్థికి గౌరవప్రదమైన వ్యక్తి అని, గురువు శిష్యునికి జీవిత విలువలను నేర్పించే బోధకుడు, సాహిత్య జ్ఞానంతో పాటు, తన అనుభవ జ్ఞానాన్ని పంచేవాడు, విద్యార్థి జీవితంలో ఒక ఆదర్శ వ్యక్తి, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని న్యూ పవర్ కుంగ్ ఫు శిక్షకుడు మాస్టర్ అహ్మద్ ఖాన్ అభిప్రాయపడ్డారు. నేడు సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిగి రోడ్డు లోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం ఎదురుగా కల గ్రౌండ్లో తన శిక్షణ విద్యార్థులతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిపించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేయించి మరి తన విద్యార్థులకు వినిపించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా న్యూ పవర్ కుంపు అకాడమీ విద్యార్థులు తమ గురువైన మాస్టర్ అహ్మద్ ఖాన్ ను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. మా కొరకై నిరంతరం శ్రమిస్తూ, యుద్ధ విద్యలలో విద్యార్థులు అందరినీ అపురూపంగా తీర్చిదిద్దుతున్న, కొత్త కొత్త టెక్నిక్స్ తో కుంగ్ ఫు, కరాటే యుద్ధ విద్యల్లో విద్యార్థులకు మంచి ప్రావీణ్యం సంపాదింపజేస్తున్న శిక్షకుడు అహ్మద్ ఖాన్ ను విద్యార్థులం దరూ సన్మానించి, సత్కరించడం పట్ల ఒక మంచి గురువు పై విద్యార్థుల భావనకు ప్రతీకమని శిక్షకుడు అహ్మద్ ఖాన్ సంతోషం వ్యక్తం చేశారు. ఆయన శిష్యులకై నిరంతరం పరితపించి, తమ జ్ఞాన బోధనలను, జ్ఞాన సంపత్తిని పంచి పెడుతున్న ప్రతి ఒక్క గురువుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. శిక్షకుడు అహ్మద్ ఖాన్ తో పాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాటలు చెప్పడంతోపాటు, విద్యాశాఖ మంత్రి, కలెక్టర్,డీఈవో,ఎంఈవో లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠాలను బోధించారు. విద్యాశాఖ మంత్రిగా సాన్వియా, కలెక్టర్ గా ఎండి జాహిద్, డిప్యూటీ కలెక్టర్ గా గ్రాసియా, డీఈవోగా అక్షయ, ఎంఈవో గా మనస్విని పాఠశాలను సందర్శించి, పరిశీలించడం తనిఖీ చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ గా భావన తోపాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ దశరథ విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో శనివారం రోజు బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పద్మశాలి చేనేత కళాకారులు వచ్చి కెసిఆర్ ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకం ద్వారా మాకు రావాల్సిన లబ్ధిని బినామీల ద్వారా చింతకింది మురళి మాజీ సర్పంచ్ సుమారు 70 లక్షల రూపాయలు కాజేసినాడని అట్టి విషయం గతంలో పార్టీలకతీతంగా జిల్లా కలెక్టర్ కి ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి విన్నవించినామని అయినా ఇప్పటివరకు అతని మీద ఏలాంటి చర్యలు తీసుకోలేదని బిఆర్ఎస్ పార్టీకి తెలియజేసినారు. కావున పార్టీ ఈ విషయంపై కూలంకషంగా చర్చించి చింతకింది మురళిని పార్టీ నుండి ఆరు సంవత్సరాల పాటు బహిష్కరించటం జరిగింది. కావున శనివారం రోజు నుండి అతనికి బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ తెలిజేయడం జరిగింది.

## తిమ్మాపూరం గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు పూజలందుకున్న విగ్నేశ్వరుని లడ్డుని కైవసం చేసుకున్న దీగోజు మౌనిక గోపి చారి దంపతులకు మరియు దండ,పంచ, కందువాని కైవసం చేసుకున్న బొంత నరేష్ శ్యామల దంపతులకు హనుమాన్ యూత్ అసోసియేషన్ తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

# తిమ్మాపూరం గ్రామంలో ఇమ్యూనైజేషన్ కార్యక్రమం

**- ఆకస్మికంగా విచ్చేసిన పి హెచ్ సి వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో ప్రతి బుధవారం శనివారం నిర్వహించే ఇమ్యూనైజేషన్ కార్యక్రమానికి ఆకస్మికంగా మండల ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ విచ్చేసి ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్నీ పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సున్న నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. వారికి ఇవ్వవలసిన టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, ఏఎన్ఎంలు పి మమత,ఎన్ జయలక్ష్మి, ఆశావర్కరు ఆర్ రజిత, అంగన్వాడీ ఆయా నస్రీన్, చిన్న పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎస్పిఎం అమర్నాథ్‌కు ఆత్మీయ సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సబ్ పోస్ట్ మాస్టర్(ఎస్ పి ఎం) రేణుకుంట్ల అమర్నాథ్ ఆత్మకూరు సబ్ పోస్ట్ ఆఫీసులో మూడు సంవత్సరాలుగా సేవలందించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా శనివారం పోస్ట్ ఆపీస్ సిబ్బంది ఉద్యోగ బదిలీపై వెళ్తున్న సందర్భంగా రేణుకుంట్ల అమర్నాథ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన ఎస్ పి ఎం గా బాల నరేష్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు పోస్ట్ ఆఫీస్ స్టాఫ్ ఆర్. అమర్నాథ్, బాలనరేష్ నూతన ఎస్ పి ఎం, బీపీఎం లు పోలిశెట్టి నర్సయ్య, మేడి అంజయ్య, పంజాల శ్రీనివాస్ గౌడ్, అల్లం సురేష్, పొన్నగాని జహంగీర్ గౌడ్, మేడే యాకూబ్, నార్కట్పెల్లి నవీన్, ఎండి ఫారూఖ్, ఎండీ మతిన్, దేవదాసు, అన్వర్, శ్రీను, కల్పన, స్వాతి, సహారా, మమత, హరిక, త్రిష, అను, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# జలాల్పూర్‌లో పేకాట రాయుళ్ల అరెస్టు

**తొలి అక్షరం/చేరాల, సెప్టెంబర్ 6:** మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడు మంది పేకాటరాయులను శనివారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై కే భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జలాల్పూర్ గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి పట్టణానికి చెందిన పాలకుర్తి జంగయ్య, చెక్క నరేష్, సామల సుధాకర్ రెడ్డి, కంది మహేందర్, ప్రశాంత్, పాలకుర్ల ఉపేందర్ అను వ్యక్తులు జలాల్పూర్ గ్రామ రెవెన్యూ పరిది లోని నక్క శ్రీనివాస్ రెడ్డి గెస్ట్ హౌస్ లో శనివారం సాయంత్రం పేకాట ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి ఆయన సిబ్బంది వెళ్ళి ఆకస్మిక తనకి చేసి పై వ్యక్తులను పట్టుకన్నారు. వారి నుండి రూ. 25,570 నగదు ,నాలుగు సెట్ల పెకా ముక్కలు, 7 మొబైల్ ఫోన్ లను స్వాదిన పర్చుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇందులో కొందరు గతంలో కూడా ఇదే పేకాట విషయంలో పట్టుబడ్డట్టు ఎస్సై తెలిపారు.



## బొజ్జ గణపయ్యకు ఇక సెలవు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 6:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 23 వార్డ్ ఎన్జీవోస్ కాలనీలోని స్నేహ మిత్ర యూత్ తాటిపాముల నాగార్జున ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని నిమజ్జన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. మహా గణనాధుని నిమజ్జనంలో తాటిపాముల నాగార్జున,చరణి,రిశాన్స్, దేవాన్ష్, యాదలక్ష్మి, రాపోలు అశోక్, రోజా, సాన్విక, సోమచ్, సోమక్క, తిప్పాని రవి, అరుణ, రాకేష్, జ్ఞానేశ్వర్, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, శ్రీలత, సహస్ర, సాన్వి శ్రీ, అనసూర్య, గడ్డమీది రాజు, శ్రీలత, మీనా శ్రీ, ఎండి ముజీబ్, ఎండి రెహమాన్, ఎస్.కె రేహాన్, శ్యామ్,శ్వేత, తేజ, ఆత్మకూర్ రామచందర్,మమత, పెద్దపులి వెంకన్న, నందిని, హర్షిత్, పోలిశెట్టి సంపత్, మార్నేని రఘు, కుమ్మరి కుంట్ల సత్యనారాయణ, వేల్పుల రమేష్, జమున,గణపతి,దివ్య, మాలోతు భద్ర సింగ్, సంధ్యారాణి, రవీందర్, సరోజన, ఎండి రుబీనా, ఎండి ఆరిఫ్, జావేరి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గర్దాసు విక్రమ్





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 6** :రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం రజక యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుని వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొని 5000 వేల రూపాయలు చందా అందజేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాస్ విక్రమ్లిఅనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో వాడవాడను గణపతిని పూజించడం చాలా గొప్ప విషయం అని ఆయన ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆర్థికంగా ఆనందంగా ఉండాలని తెలిపినారు

## పలువురిని పరామర్శించిన డాక్టర్ చెరుకు సుధాకర్



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 6:** రామన్నపేట పట్టణ కేంద్రం కి చెందిన తెలంగాణ ఉద్యమనేత ఆళ్ల సంతోష్ కుమార్ బాలకృష్ణ హరికృష్ణ తండ్రి ఏ బిక్షప్ప పరంపదించిన విషయం తెలుసుకొని ఈరోజు తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్ వారిని కలిసి వారికి మనోధైర్యం ఇస్తూ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు వారి వెంట షేక్ చాంద్ ఉపేందర్ ఆళ్ల సుహాస్ తదితరులు ఉన్నారు

## రైతులకు యూరియా కొరతపై ప్రభుత్వంపై తెలంగాణ క్రాంతిదళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ ఫైర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెములకొండ గ్రామంలోని పిఎసిఎస్ వద్ద శనివారం రోజున తెలంగాణ క్రాంతిదళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో రైతులకు యూరియా కొరత వల్ల సకాలంలో యూరియా వెయ్యకుంటే పంటల దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతుల ఉసూరు తీసుకున్న ఏ ప్రభుత్వం బాగుపడలేదని అన్నారు.గత 15 రోజులుగా రైతులు యూరియా కేంద్రాల వద్ద పడిగాపులు గాస్తున్న మనిషికి ఒక్క యూరియా బస్తా ఇస్తారా అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి యూరియా కొరత లేదనే అబద్ధపు మాటలు మాని యూరియా అందుబాటులో ఉండేవిధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులను సమీకరించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.పలువురు రైతులు మహిళా రైతులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

## రైతాంగానికి సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి: సిపిఎం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 6:** రామన్నపేట మండలంలో రైతాంగానికి సరిపడా సకాలంలో యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సిపిఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో గత 20 రోజులుగా యూరియా సకాలంలో సక్రమంగా రాకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని అందరికీ సరిపడా యూరియా అందించడం కోసం వ్యవసాయ అధికారులు వ్యవసాయ సహకార సంఘం నిర్వాహకులు కృషి చేయాలని విన్నవించారు. ఇప్పటికే వరి తదితరుల పంటలకు యూరియా అందకపోవడంతో పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్ రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, తొలుపునూరి శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్, శానాగొండ వెంకటేశ్వర్లు,బావండ్లపల్లి సత్యం,బండ జగన్మోహన్ రెడ్డి, శానాగొండ రాము, జనపాల లక్ష్మణ్, జల్లెల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకదంతునికి ప్రత్యేక పూజలు

**● కల్వల గ్రామంలో మహిళా భక్తులు ఏర్పాటు చేసిన గణపతి ప్రత్యేక పూజల్లో... చిలువేరు సమ్మి గౌడ్.**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 5:** కేసముద్రం మండలం, కల్వల గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటుచేసిన ఏకదంతుని ప్రత్యేక పూజలకు ముఖ్య అతిథిగా హాజరై వారి ఆహ్వానం మేరకు గణనాధుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్,ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ప్రత్యేక పూజలు చేసి వినాయకుని ఆశీర్వాదాలు కరుణ కటాక్షాలు నాతోటి అక్కాచెల్లెళ్లకు వారి కుటుంబాలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. మహిళా భక్తులు మాట్లాడుతూ... మేము అడిగిన వెంటనే స్పందించి ప్రతి సంవత్సరం విగ్రహ దాతగా ఉంటానని చెప్పి విగ్రహం ఇప్పించి ఎల్లవేళలా మాకు సహాయ సహకారాలు అందిస్తున్న మా సోదరుడు సమ్మి గౌడ్ కు మా నుండి అన్ని విధాల సహకారం ఉంటుందని, తెలిపారు.కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో సంపన్నులై ఉండే విధంగా వినాయకుని ఆశీర్వాదం నిండు నూరేళ్లు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మహిళా భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మొదటి తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్-జూనియర్, జూనియర్, సీనియర్ వుడ్ బాల్ ఛాంపియన్షిప్2025-2026 టోర్నమెంట్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:** మొదటి తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ - జూనియర్,జూనియర్ , మరియు సీనియర్,వుడ్ బాల్ ఛాంపియన్షిప్ 2025 - 2026 టోర్నమెంట్.ఈనెల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థానిక స్వర్ణ భారతి పాఠశాలలో తేదీ.28-08-2025 నుండి తేదీ. 31-08 - 2025 వరకు జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి వుడ్ బాల్ టోర్నమెంట్లో వివిధ జిల్లాల నుండి సుమారుగా 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ వుడ్ బాల్ టోర్నమెంట్లో సింగిల్, డబుల్,త్రిబుల్,మిక్స్-డబుల్ మరియు టీం - ఈవెంట్లలో పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్లో సబ్ - జూనియర్ సింగిల్ బాలురు విభాగంలో ఫైనల్ కు చేరిన రంగారెడ్డి జిల్లా వర్సెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు హోరా - హోరుగా పోరాడి రంగారెడ్డి జిల్లా బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది.టీం - ఈవెంట్ సబ్ - జూనియర్ బాలుర విభాగంలో ఫైనల్కు చేరిన నల్గొండజిల్లా వర్సెస్ యాదాద్రి భువనగిరిజిల్లా హోరా - హోరీగా పోరాడి నల్గొండ జిల్లా బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది.సబ్ - జూనియర్ బాలికల సింగిల్ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్సెస్ వికారాబాద్ జిల్లా ఫైనల్లో తలపడి చివరగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది. అలాగే మిక్స్- డబుల్ విభాగంలో నల్గొండ జిల్లా వర్సెస్ భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలు ఫైనల్కు చేరి ఉత్తమ ప్రతిభ కనబరిచిన నల్గొండ జిల్లా బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది.అలాగే సీనియర్ బాలుర విభాగంలో వరంగల్ జిల్లా వర్సెస్ రంగారెడ్డి జిల్లాలు ఫైనల్లో హోరా - హోరీగా పోరాడిన రంగారెడ్డి జిల్లా బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది.సీనియర్ బాలుర డబుల్ - విభాగంలో ఫైనల్కు చేరిన వికారాబాద్ జిల్లా వర్సెస్ రంగారెడ్డి జిల్లాలు తలపడి చివరగా వికారాబాద్ జిల్లా బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది.టీం ఈవెంట్ సీనియర్ బాలుర - విభాగంలో రంగారెడ్డి జిల్లా వర్సెస్ మేడ్చల్ జిల్లాలు ఫైనల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రంగారెడ్డి జిల్లా బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.సీనియర్ బాలికల సింగిల్ - విభాగంలో భద్రాద్రి కొత్తగూడెంజిల్లా వర్సెస్ వికారాబాద్ జిల్లా ఫైనల్ కు చేరి హోరా - హోరీగా పోరాడి భద్రాద్రి కొత్తగూడెంజిల్లా బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది. చివరగా ఓవరాల్ ఛాంపియన్షిప్ మొదటి స్థానాన్ని రంగారెడ్డి జిల్లా,రెండవ స్థానాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మూడవ స్థానాన్ని యాదాద్రి జిల్లా,నల్గొండ జిల్లాలు నిలిచాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వుడ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కె. ఆదర్శ్ ,తెలంగాణ రాష్ట్ర వుడ్ బాల్ అసోసియేషన్ కో - ఆర్డినేటర్ ఎండి రహమత్ , భద్రాద్రి కొత్తగూడెంజిల్లా వుడ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి. సిహెచ్ ఫణి కుమార్,వుడ్ బాల్ మహిళా సీనియర్ కోచ్ సిహెచ్ అనూష ,నల్గొండ జిల్లా వుడ్ బాల్ అసోసియేషన్ ఇంచార్జ్ గణేష్ ,యాదాద్రి భువనగిరి జిల్లా వుడ్ బాల్ అసోసియేషన్ ఇంచార్జ్ సాయి, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా విజిట్ చేసిన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 06:** దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా అధికారులు అకాస్మికంగా విజిట్ చేయడం జరిగింది. విజిట్ చేసిన వారు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి రవి రాథోడ్, డిప్యూటీ డిఎంహెచ్వో సుధీర్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా విజిట్ చేయడం జరిగినది. దావఖానలో అందే సేవలను,సదుపాయాలను వసతులను, చూడడంతో పాటు సేవలందించే ప్రతి విభాగానికి సంబంధించిన గదిని డ్రగ్స్ స్టోర్, డిస్పెన్సరీ,ల్యాబ్, వ్యాక్సిన్ రూమ్,లేబర్ రూమ్ తిరిగి పరిశీలించడం జరిగినది. అనంతరము వైద్యాధికారి డాక్టర్ కవిత, డాక్టర్ రమ్య ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ సీజనల్గా వచ్చే వ్యాధుల గురించి సిబ్బంది ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే విషయాలను క్లుప్తంగా అడిగి తెలుసుకోవడం జరిగినది. అదేవిధంగా మదర్ అండ్ చైల్డ్ న్యూట్రిషనల్(మెటర్నటీ) ప్రోగ్రాం గురించి క్లుప్తంగా తెలియజేస్తూ సృష్టికి ఉన్నటువంటి గొప్పతనాన్ని గుణాన్ని వైద్య సిబ్బందితో ఉన్నటువంటి సేవలను క్లుప్తంగా సిబ్బందికి తెలిసే విధంగా వివరించడం జరిగినది.నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. అదేవిధంగా వైద్యాధికారిని ప్రతి నెలలో జరిగే వైద్య సిబ్బంది సమావేశంలో ఇట్టి విషయాలు రివిజన్ చేయాలని సూచించడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ కవిత, డాక్టర్ రమ్య, సి హెచ్ ఓ విద్యాసాగర్, సంజీవరావు డిపి ఎం ఓ వనకర్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ సాయి కృష్ణ, సుజాత, మంగమ్మ,భీమా నాయక్,టీబీ సూపర్వైజర్ చలపతిరావు, రఘు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బొజ్జ గణపయ్య లడ్డు ప్రసాదాన్ని వేలం ద్వారా గెలుపు

**30వ వార్డ్ హనుమంతరావు నగర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు.. దానబోయిన నరసింహా**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 6:** గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని శుక్రవారం 30 వ వార్డు హనుమంత రావు నగర్ కాలనీ లోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణపతి లడ్డు వేలం పాట నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో వేలంలో పాల్గొనగా 55,116 రూపాయలకు 30 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,హనుమంత రావు నగర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు దానబోయిన నరసింహ నవరాత్రి పూజలు అందుకున్న ఘననాధుడి లడ్డును వేలం ద్వారా కైవసం చేసుకోవడం జరిగింది.లడ్డు ప్రసాదాన్ని కుటుంబ సమేతంగా పూజ కార్యక్రమాలను నిర్వహించి లడ్డు ప్రసాదాన్ని, కాలనీవాసులకు, భక్తులకు పంచడం జరిగింది. దానబోయిన నరసింహ మాట్లాడుతూ గణనాథుడైన గణపతి నవరాత్రులలో విగ్నేశ్వరుడి వద్ద లడ్డు ప్రసాదానికి నిత్యం పూజలు చేయడం వలన లడ్డు ప్రసాదం దక్కించుకున్న వారికి అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని నమ్మకం, లడ్డు ప్రసాదాన్ని పొందడంలో ఆ గణేశుని కృప ఆశీర్వాదం ఉన్నందువలన నా కుటుంబనికి లడ్డు ప్రసాదం లభించింది. లడ్డు ప్రసాదం వేలం ద్వారా నా కుటుంబానికి దక్కిన , విగ్నేశ్వరుడి ఆశీర్వాదం ప్రజలందరికీ దక్కాలని లడ్డు ప్రసాదాన్ని భక్తులకు, కాలనీ ప్రజలకు పంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రిజర్వేషన్లల పేర్లతో మరోసారి బీసీలకు మోసం?

**● బీసీలు మోనం వీడండి..లేకుంటే రాజకీయ అధికారానికి మరింత దూరం కాక తప్పదు.**

**● ఓటు వేయడానికి తప్ప ఒరిగేదేమి లేదు.! ● ఓట్లు ఎక్కడ జరుగుతున్నాయి? ● ఎక్కడ సమావేశాలు పెడుతున్నారు? ● బీసీలకు మోసం జరుగుతుంటే కళ్ళకు గంతలు కట్టుకున్న ప్రజా సంఘాలు.! ● నియోజకవర్గ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 06:** చెల్లని రూపాయికి గీతలు ఎక్కువ అన్నట్లుగా ఉంది తెలంగాణలో బీసీల వ్యవహారం...ఒకవైపు అధికార పార్టీ బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామంటూనే మరోవైపు ఉపరాష్ట్రపతికి వారికి నచ్చిన రెడ్డి సామాజిక వర్గానికి దక్కాలని చూస్తుంటే ఇది తెలియక కొంతమంది వారికి వత్తాసు పలుకుతు సభలు,సమావేశాలకు తెరలేపితే ఇది తెలియని ఇంకోందరు వారికి మద్దతుగా ఉంటూ అదేదో సామెత అన్నట్లుగా ఎక్కడా ఆహారం దొరకకపోతే ఆకలేసినప్పుడు తల్లిపాము పిల్లపామును తిన్నట్లు బీసీలను బీసీలతోనే నాశనం చేసే ప్రక్రియకు కొంతమంది అధికార దాహం పాలకులు తెరలేపారనేదాంట్లో ఎలాంటి సందేహం లేదని చెప్పుకోవచ్చు అనేదానికి ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న సంఘటనలు,ఉదంతాలే నిదర్శనం,ఉదాహరణలు...పాపం ఇవన్నీ తెలియని చాలామంది బీసీలు కొంతమంది చేతిలో బంది అయ్యి నిర్వీర్యం అవుతుండటం బాధాకరం...సమావేశాలు పెట్టిన ప్రతిసారి పాలకులు,నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటూనే,దేశ ఉన్నత హోదాలో ఉన్న ఉప రాష్ట్రపతి పదవికి బీసీలు అర్హులు కారా? అంటూ ప్రశ్నిస్తున్నారు..రిజర్వేషన్ ల పేర్లతో మరోసారి బీసీల(కులాల)మధ్య చిచ్చు పెడుతున్నారనే విమర్శలు ఉండనే ఉన్నాయి...ఇకనైనా బీసీలు మోనం వీడండి..లేకుంటే రాజకీయ అధికారానికి మరింత దూరం కాక తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు..రాబోయే కాలంలో,రోజుల్లో బీసీలు ఓటు వేయడానికి తప్ప ఒరిగేదేమి లేదని హెచ్చరిస్తున్నారు...ఇదిలా ఉంటే ఓట్లు వేసేది ఎంపీలు అయితే ఇక్కడ సమావేశాలు,సభలు అవసరమే లేదనేది మరో వాదన...స్థానికులకు అవకాశం ఉందా? అంటూ ప్రశ్నిస్తున్నారు మరి కొంతమంది బీసీ ప్రజా సంఘాలు,రాజకీయ నాయకులు...రౌండ్ టేబుల్,సమావేశాల పేర్లతో బీసీలే బీసీలకు ద్రోహం చేస్తున్న వారికి దూరంగా ఉంటూ,మనల్ని మనం కాపాడుకోవాలని కోరుతున్నారు అనుభజ్నులైన రాజకీయ పండితులు,విశ్లేషకులు.ఏదైమైనా పాలకులు బీసీ లపై సవతి తల్లి ప్రేమ చూపిస్తేన్నారనేది ఇంకా చాలామంది నాయకులు,బీసీ ప్రజా సంఘాలు,విద్యార్థులు,యువత,మహిళలు తెలుసుకోవాల్సిన అత్యవసరం ఉంది.

# సరస్వతీ విద్యాలయం పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ టీచర్లు పరకాల నర్సయ్య మరియు బాణాల షణ్ముఖ చారిలను ఘనంగా పాఠశాల యాజమాన్యం సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పిల్లలకు ఉపాధ్యాయుల యొక్క విశిష్టతను అలాగే చదువు చెప్పిన గురువులను ఎప్పుడు మర్చిపోవద్దు అని ఉపాధ్యాయుల గొప్పతనాన్ని కీర్తించారు . ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త , సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు . దేశ భవిష్యత్ ని నాలుగు గోడల మధ్య విద్యార్థుల రూపంలో నిర్మించే నిర్మాత ఉపాధ్యాయుడు అని ఉపాధ్యాయ వృత్తి దైవంతో సమానని అన్నారు . వారు నేర్పిన చదువే నిన్ను నీ వ్యక్తిత్వాన్ని మారుస్తూ గొప్పగా బతికే బతుకుకి బంగారు బాటలు వేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యము ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను కూడా సత్కరించడం జరిగింది

# ఘనంగా అరుంధతి యూత్ వినాయకుని నిమజ్జనం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ రియల్టర్ ఎంఏ మాజీద్ బాబా



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన అరుంధతి యూత్ అసోసియేషన్ వారి వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ భువనగిరి ఫౌండర్ చైర్మన్ ఎంఏ మాజీద్ బాబా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఏ మాజీ బాబా మాట్లాడుతూ భువనగిరి పరిసర ప్రాంత ప్రజలందరూ విగ్నేశ్వరుని కృపతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అన్ని రంగాలలో భువనగిరి మరియు ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ముందుకెళ్లేలా దీవించాలని వినాయకుని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్,గౌరవ సలహాదారులు దర్గాయి హరిప్రసాద్,కొల్లూరి రాజు,అరుంధతి యూత్ అధ్యక్షులు జాలిగం విగ్నేష్, కోశాధికారి ఎడ్ల భరత్, బర్రె నరేందర్,పూసపాక ఈశ్వర్ బాబు, మల్లేష్,గణేష్,రాము, తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ చైర్మెన్‌కి యూరియా కోరత నివారించాలని వినతిపత్రం అందచేత

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం శనివారం రోజున సిపిఎం పార్టీ భువనగిరి పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు యూరియా కొరతను నివారించాలని కోరుతూ చైర్మన్ కి మెమోరాండం అందించిన రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లె ఆంజనేయులు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, బోలగాని జయరాములు,స్థానిక మండల నాయకత్వం పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సెయింట్ థెరిస్సా విద్యాసంస్థల అధినేతకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

## చల్లా మమత- యాకుబ్ రెడ్డి, శుభాకాంక్షలు తెలియజేసిన ఉపాధ్యాయులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్









తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 6: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సెయింట్ థెరిస్సా విద్యాసంస్థల అధినేత చల్లా మమత- యాకుబ్ రెడ్డి కి 2025 సంవత్సరాని కి గాను నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ప్రవేటు విద్యా సంస్థల నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గా ఎంపిక కావడం జరిగింది. నర్సంపేట శాసనసభ సభ్యులు ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో అవార్డు తీసుకోవడం జరిగింది, నెక్కొండ మండలం తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్,కుటుంబ సభ్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ముత్తినేని రమేష్, ఊదుగుల శ్రీకాంత్, పుష్పలత, లావణ్య, రమ్య, కవిత, మౌనిక,అనిత, రాణి, శ్రీలత, కుమారస్వామి,పి ఈ టి సురేష్ విద్యార్థిని విద్యార్థులు సెయింట్ థెరిస్సా హై స్కూల్లో సన్మాన సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# హిస్టారిక్ దీపావళి గిఫ్ట్ ఫర్ నేషన్

## • మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల మోత్కూర్ మండలం పాలడుగు గ్రామ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు.దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. దసరా%-% బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని, పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షణీయమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్, గ్రామ బూత్ అధ్యక్షులు, ముక్కామల గణేష్, ఆళ్ల శివప్రసాద్, కందికట్ల అజయ్,శివరాత్రి జేనేష్, రాజు, సుందర్, ప్రవీణ్, హరిబాబు, పల్లాపు హరీష్,బరిగెలశేఖర్, బరిగెల పుల్లయ్య, గుణగంటి అలేందర్, శ్యామల నరేందర్, వెండి శ్రీహరి, తదితరులు పాలభిషేకం చేశారు.

# దుకాణదారులకు మైనర్లను పనులలో పెట్టుకొవద్దనీ అవగాహన

## కలిపించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటిర్స్





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారము శనివారం రోజున యాదగిరి గుట్టలో మరియు గుట్టపైన షాపులు హెూటల్లు, మెకానిక్ షెడ్లు, బైక్ షోరూంలు,బట్టల షాపులు బొమ్మల షాపులు కొబ్బరికాయల దుకాణాలు, కిరాణం షాపులు, వివిధ రకాల బిజినెస్ సెంటర్ల వద్దకు వెళ్లి యజమానులకు బాల కార్మికులను,18సం,,ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని చెప్పడము జరిగినది. కరపత్రాలు ఇచ్చి వారికి చెప్పడం జరిగింది. పారా లీగల్ వాలంటీర్లు కునగల మల్లేశం, కానుగంటి శ్రీశైలం,ఎండి మౌలానా,పి హీరాలాల్,ఏ విజయలక్ష్మిలు హాజరైనారు. వారు మొత్తం 200 షాపులు తిరిగి అవగాహనా కల్పించడం జరిగినది.

# షైన్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు




తొలి అక్షరం/హనుమకొండ సెప్టెంబర్ 6: షైన్స్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రంలో టీచర్స్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు.షైన్ ఇన్స్టిట్యూషన్స్ లో విద్యను బోధించే ఉపాధ్యాయులకు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల యజమాని కుమార్ యాదవ్ మాట్లాడుతూ ...సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా పిల్లలకు విద్యా..విధానాలతో పాటు ఉన్నత మార్గాలకు బాటలు వేసే గురువులను సన్మానించడం గర్వంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో యువత చెడు మార్గంలో పయనించకుండా తల్లిదండ్రులు గర్వించే విధంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. షైన్ డైరెక్టర్ రమ,జక్కుల శ్రీనివాస్,రాజేందర్,రమేష్,ప్రిన్సిపల్స్ దినేష్,విశాల్,రాజు గౌడ్,అలాగే మహిళా టీచర్స్,స్టూడెంట్స్,నాన్ టీచింగ్ పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## లంబాడి హక్కుల పోరాట సమితి కేశంపేట మండల అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్‌ను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 06: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న కేశంపేట మండల అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్ ను షాద్ నగర్ పోలీసులు హౌస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని సుప్రీం కోర్టు మెట్లు ఎక్కిన .. సోయం బాబు రావ్ మరియు తెల్లం వెంకటరావు ఇద్దరు చీడ పురుగులపై చర్యలు తీసుకోవాలని, మా లంబాడీ జాబితానుండి తొలిగించాలని అని చెప్పిన విషయం పై ఈరోజు కాంగ్రెస్ పార్టీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి షాద్ నగర్ కు రానున్నారని తెలియడంతో ఆయనకు మా సమస్య విన్నిపించుకుందామని నిరసనలకు పిలుపునిస్తే ఎల్ హెచ్ పి ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది. లంబాడా హక్కుల సాధనకై పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా అరెస్టులు చేసి మా ఉద్యమాన్ని ఆపడం ఎంతవరకు కరెక్ట్ అని రాజు నాయక్ మండిపడ్డారు.




# టేకులసోమారం గ్రామంలో ఘనంగా జిట్టా బాలక్రిష్ణ రెడ్డి ప్రధమ వర్ధంతి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, తెలంగాణకు మొట్టమొదటి ఫ్లోరైడ్ రహిత నీటిని అందించిన, సుజలదాత, వివేకానంద యువజన సంఘాల వారధి భువనగిరి ముద్దుబిడ్డ స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా టేకులసోమారం గ్రామంలో జిట్టాన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన చేగూరి వంశీ రాజ్.ఈ కార్యక్రమంలో చేగూరి శంకర్, అజయ్ ,శంకర్ ,వెంకటేష్, మైసయ్య , రామచంద్రయ్య, నరేష్, శివ, సైదులు,మురళి, నవీన్ రెడ్డి, నవీన్, వినయ్, బన్నీ, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# చిగురుపల్లి సోమయ్యని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతరం గ్రామానికి చెందిన చిగురుపల్లి సోమయ్య గత వారం రోజుల క్రితం పాంక్రియాస్ ఆపరేషన్ జరిగింది.ఈ విషయాని తెలుసుకొని శనివారం రోజు వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ,వారి వెంట సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వల్లపు విజయ్,దండబోయిన బాలరాజు యాదవ్ ,గుదే శ్రీశైలం, దోసపాటి హరీష్ ఉన్నారు.

# జర్నలిస్ట్ పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి..

## నందిగామ ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ పై దాడిని ఖండిస్తున్నాం

## టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్





తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 06: షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ సందీప్ పై దాడిని టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్ తీవ్రంగా ఖండించారు.రాఘవేందర్ గౌడ్, నరేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల పై దాడులు చేయడం సరైన విధానం కాదని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.సందీప్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి దాడులకు పాల్పడడం ఏంటని విమర్శించారు. ఏవైనా సమస్యలు ఉంటే సామరస్యంగా మాట్లాడుకోవాలని, ఇలాంటి దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. దాడి కి పాల్పడిన వారు ఎవరైనా సరే వారిని గుర్తించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సూరిపల్లి గ్రామం నుండి సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్ గీత - భాస్కర్,పూజారి సాంబయ్య

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు, కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య , సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ , నెక్కొండ మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సూరపల్లి గ్రామ ఇంచార్జి కారింగుల సురేష్ గౌడ్,సీనియర్ నాయకులు ధోనికాల సారంగపాని, గుంటుక సోమయ్య, నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గాదె భద్రయ్య, అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, గడ్డం సురేష్, దొమ్మటి పురుషోత్తం, రాజశేఖ ర్ బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి చెరుకు లెనిన్‌లు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ వారీగా ముసాయిదా ఓటర్ లిస్ట్ విడుదల

### - ఏ రాములు రామన్నపేట ఎంపీడీవో



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 6:** ఎంపీటీసీ వారిగా ముసాయిదా ఓటర్ లిస్ట్ ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా మండల ప్రజా పరిషత్తు కార్యాలయం రామన్నపేట నోటీసు బోర్డులో అన్ని ఎంపీటీసీలలోని గ్రామ పంచాయతిలలోడిస్ప్లే చేయనైనది.

## ఆర్థిక సహాయం అందించిన వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 6:** గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి అంత్యక్రియలు గ్రామంలో సాయంత్రం జరుగగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పాల్గొని మృతదేహానికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించి 25,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి 10,000 ఆర్థిక సహాయం చేశారు కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వీరి వెంట ఇడం శ్రీనివాస్, పున్న వెంకటేశం, ఎడ్ల నరేందర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా చిన్నారుల గణేష్ శోభాయాత్ర

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామంలో గణేష్ శోభాయాత్రను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చిన్నారులు గణేశుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గణేశుని లడ్డు, చెల్లా వేలంపాట నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకలకు కొలువుదీరినా బొజ్జ గణపయ్య నవరాత్రులు పూజలందుకున్న గణ నాథుడు శుక్రవారం రాత్రి బొజ్జ గణపయ్య శోభాయాత్రను డ్రెస్ కోడ్ ధరించి భక్తి శ్రద్ధలతో డబ్బు సప్పుల్లతో గణపయ్యను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు రాము, సిద్ధార్థ, కార్తీక్, సాయి, లక్ష్మీకాంత్, గౌతం, ధరుణ్, ఉప్పి, సాత్విక్, సంజయ్, హాని, సంజన, మానుష, సుచిత్ర, సాన్విక అమ్ములు,మను, జయ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాకు పకడ్బందీ చర్యలు



### ● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 6:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, డిఏఓ విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు లతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో యూరియా పంపిణీపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 23,749.296, మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిపామని, ఈ రోజు 750, మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరుగుతుందని, ఇంకా వచ్చే యూరియా ను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలు చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు, జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు,వ్యవసాయ శాఖ అధికారులు, మండలాల వారీగా రైతులకు ముందస్తు సమాచారంతో యూరియాను ప్రణాళిక ప్రకారం ఆన్లైన్ విధానం ద్వారా పిఓఎస్, రిజిస్టర్లు లలో నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న నిల్వలను తనిఖీ చేస్తూ కలిగి ఉన్న స్టాకును రైతులకు అమ్మకాలు చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు,అక్రమ నిల్వలు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులను గుర్తించి ఇప్పటికే వారి లైసెన్సులను క్యాన్సల్ చేయడం జరిగిందని, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బంది పెడితే శాఖ పరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు,కొనుగోలు అధికంగా ఉన్న కేంద్రాలలో అదనపు క్యూ లైన్లు, త్రాగునీరు సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు, కొనుగోలు కేంద్రాలను అన్ని ఏర్పాట్లు కల్పించి, న్యానో యూరియా పై కూడా రైతులకు అవగాహన కల్పించాలన్నారు, రైతులకు అనుకూలమైన సమయం ఉదయమే కొనుగోలు ప్రారంభించాలని సూచించారు, కేంద్రాల వద్ద యూరియా ప్రస్తుత స్టాకు వివరాలను ప్రదర్శించాలని అన్నారు,జిల్లా,నియోజకవర్గ, మండల స్థాయి,లలో యూరియా పంపిణీ చేయు తేదీ సమయాలు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.యూరియా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీస్,రెవెన్యూ, వ్యవసాయ, సహకార, గ్రామపంచాయతీ, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్, తదితర సిబ్బందిని నియమించాలని సూచించారు.సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు, లెనిన్ వత్సల్ టోప్పో, అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారులకు, తాసిల్దార్లకు, ఎంపీడీవోలకు, యూరియా అమ్మకాలపై పలు సూచనలు చేశారు.ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డి.ఎస్.పి లు తిరుపతిరావు, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార, రెవెన్యూ, పోలీస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించే ప్రచారం ప్రతిపక్షాల కుట్ర



### ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించే విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే డా మురళీ నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 6:** మహబూబాబాద్ పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతూ భద్రాచలం ఉట్నూరులలో బీ.ఈ.డీ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి సీ.ఎం రేవంత్ రెడ్డి ని సోయం బాబు,ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కలసి విజ్ఞప్తి చేశారని, దీనికి బీజేపీ.. బి.ఆర్.ఎస్ నేతలు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే కుట్రలకు పాల్పడుతున్నారని అసత్య ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారని,వారి మాటలను నమ్మవద్దన్నారు. కోయ, గోండులు, లంబాడాలను విచ్ఛిన్నంచేసేందుకు చూస్తున్నారని ఆరోపించారు.మేము అన్నదమ్ముల వలే కలసి ఉంటామన్నారు.ఎస్టీ జాబితా నుంచి లంబాడా లను తొలగించాలని సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు సుప్రీం కోర్టులో పీటిషన్ దాఖాలు చేశారాని సుప్రీంకోర్టు ధర్మాసనానికి పూర్తి వివరాలతో రిజాయిండర్ దాఖలు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందన్నారు. వారిద్దరూ మా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని , వారిద్దరితో కేసును ఉపహాసంహరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.యూరియా కొరుత అన్ని రాష్ట్రాలలో ఉందని,నాగార్జున యూరియా మేనేజ్మెంట్ మారడం వల్ల రామగుండంలో యూరియా ఉత్పత్తి చేయకపోవడం చైనా నుంచి దిగుమతి కాక రష్యా ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం కారణంగా యూరియా కొరత ఏర్పడిందన్నారు. త్వరలోనే యూరియా సమస్య తీరిపోతుందని రైతుల ఆందోళన చెందవద్దన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీల్ ,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, ఎడ్ల రమేష్, దిలీప్, ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, సిద్దు మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో శ్రీకృష్ణరాయబారం పౌరాణిక పద్య నాటకం ఘనంగా ముగిసింది

### షాద్‌నగర్ కళాకారులు వడ్ల రమేష్ విశ్వకర్మ కళాజ్యోతి దంపతులు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 06:** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మల్లికార్జున స్వామి దేవాలయ ధర్మపథం కళావేదికలో శ్రీకృష్ణరాయబారం పౌరాణిక పద్య నాటకం భక్తుల ఆనందోత్సవంతో శుక్రవారం రాత్రి ఘనంగా ముగిసింది. శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దివ్యాశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక ఉత్సాహంతో ముంచెత్తింది.హైదరాబాద్‌లోని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ చింతలపాటి శూలపాణి శ్రీకృష్ణ పాత్రలో అద్భుతంగా నటించారు. వనస్థలిపురం నేతృత్వంలో జరిగిన ఈ నాటకంలో రాయబార ఘట్టంలో సంధి చెప్పే సన్నివేశం సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ లాంటిదని భక్తులు ప్రశంసించారు. షాద్‌నగర్‌కు చెందిన జాతీయ విశ్వకర్మ లెజెండరీ కళాశ్రీ వడ్ల రమేశ్ చారి దుర్యోధన పాత్రలో కంఠ ధ్వని, డైలాగ్‌లతో ప్రేక్షకులను అబ్బూర్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు సొలిసిటర్ జనరల్ శ్రీ చల్లా ధనంజయ , శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి శ్రీ వై.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. శ్రీ కాశీ నాగ విశ్వేశ్వర స్వామి సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో, దేవస్థానం సహకారంతో నిర్వహించిన ఈ ఈవెంట్‌లో శ్రీశైల మల్లన్న భక్తులు రాత్రంతా జాగరణ చేసి, భక్తి సాగరంలో మునిగి తేలారు.నాటకం ముగింపున భక్తులతో పరమ శివుని నామస్మరణ చేసి, "హర హర మహాదేవ, శంభో శంకర" అనే భక్తి గీతాలు ఆలపించారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, ధనంజయ సన్మానంతో కళాకారులకు ఘనంగా సత్కారం చేశారు. శ్రీశైలం మల్లికార్జున దేవాలయం నుంచి కళాకారులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. షాద్‌నగర్ కళాకారులు, వడ్ల రమేష్ విశ్వకర్మ కళాజ్యోతి దంపతులతో పాటు అందరినీ ఘనంగా సత్కరించారు.ఈ పౌరాణిక నాటకం శ్రీశైల క్షేత్ర మహిమను మరింత ప్రకాశవంతం చేస్తూ, భక్తులలో ఆధ్యాత్మిక భావాలను రేకెత్తించింది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠాలలో ఆరవదైన ఈ క్షేత్రం, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను ఆకర్షిస్తూ, హరహర మహిమలను ప్రచారం చేస్తోంది.



## రికార్డు స్థాయిలో షాద్ నగర్ గణేష్ లడ్డూ వేలం..

### ● రూ.8,15,111/-లతో దక్కించుకున్న మనీశ్వర్,గగన్

### ● మనసులు దోచుకున్న కేరళ బ్యాండ్ మేళాలు.!





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 06:** షాద్ నగర్ లో అందరి దృష్టిని ఆకర్షించేలా ఈసారి గణేశుడి లడ్డూ వేలంపాట పూర్తైంది.పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో ఉన్న గణేష్ లడ్డూ వేలం 8,15,111/- రూపాయలతో రికార్డు సాధించి,అందరిని అకర్శించింది.షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలో ఎస్విసి.టీం సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో 9 రోజులు భక్తి శ శద్దలతో పూజలు నిర్వహించిన అనంతరం టీం కాలనీ పెద్దల సమక్షంలో నిర్వహించిన లడ్డు వేలంపాటలో కనివినిఎరుగని రీతిలో షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో రికార్డ్ స్థాయిలో వేలంపాట 815111 మనీశ్వర్,గగన్ సొంతం చేసుకుని,కాలనీ పెద్దలు ఒగ్గు కిషోర్, జగదీశ్వర్ సింగ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది..అనంతరం తాళాలతో మరియు కేరళ బ్యాండ్ తో ఎంతో అట్టాహాసంగా అంగరంగ వైభవంగా ప్రతి ఒక్కరి మనసులు దోచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు కిషోర్,జగదీశ్వర్ సింగ్ ,రాజేష్ రెడ్డి,మనపటి ప్రశాంత్ టీచర్,ఇష్ణమతి శివ కుమార్,మనపటి శ్రీకాంత్, మనపటి ప్రదీప్,మెకానిక్ కుమార్,అగ్గనూర్ బసవేశ్వర్,బెంది సాయి మనీష్ రెడ్డి,వంశి రెడ్డి,చందు,గగన్,అగ్గునూరు కేదారేశ్వర్ (చింటూ )సాకేత్,నాని, సాయి పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం: ఎంఈఓ ప్రతాప్ రెడ్డి



**తొలి అక్షరం/పాపన్నపేట సెప్టెంబర్ 06:** క్రీడల్లో గెలుపోటములు సహజమని పాపన్నపేట మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి వెల్లడించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో మూడు రోజులపాటు నిర్వహించిన ఎస్జీఎఫ్ క్రీడా ముగింపు సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఓ టమే రేపటి గెలుపు అన్నారు. ఈ క్రీడలలో కబడ్డీలో పాపన్నపేట ప్రథమ స్థానం సాధించగా, కూకోలు కుర్తివాడ ప్రథమ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా విజేతలు అందించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ తోపాటు పీడీలు నరేష్ మహిపాల్ రాజేందర్ రమేష్ ప్రభాకర్ రూపేందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరుతున్న పలు గణనాథుని విగ్రహాలు

**షాద్ నగర్,ఇన్ముల్ నర్వ, రంగాపూర్‌లలో ఘనంగా వినాయక నిమజ్జన మహోత్సవాలు**

**వినాయక నిమర్జన మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 06:** భాద్రపద చవితినాడు ప్రారంభమైన వినాయక నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగి నేటితో ముగిసి గంగమ్మ ఒడికి గణనాథుడు చేరి గంగమ్మలో కలిసిపోయే తరుణం ఆసన్నమైంది. గణపతి నవరాత్రి ఉత్సవాల అనంతరం షాద్ నగర్ లోని పలు కాలనీలలో మరియు ఇన్ముల్ నార్వ,రంగాపూర్ గ్రామాలలోని పలు గణనాథుని మండపాల విగ్రహాలు నిమర్జనం కార్యక్రమం శోభను అలంకరించుకున్నాయి. ఈ నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పలు గణపతి మండపాలలో గణనాథునికి నిమర్జనం ప్రత్యేక పూజలు గావించి గణపతి నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాలమకుల చెన్నయ్య,ఇన్ముల్ నార్వ మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,రంగాపూర్ కాంటెస్టెడ్ సర్పంచ్ ఆంజనేయులు,నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి,హన్మంత్ రావు,శివ చారి, దినేష్ సాగర్,నవీన్,అవినాష్, మధు, అజయ్, మల్లేష్, సుధీర్,మురళియాదవ్,భల్లు,భాస్కర్,గంతల ప్రభు,నర్సింగ్, లడ్డు శ్రీశైలం,విశ్వేశ్వర్,అవినాష్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు డా.చీమ శ్రీనివాస్ పిలుపు

- మండల యాత్ర'ను విజయవంతం చేద్దాం
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),సెప్టెంబర్6:** తెలంగాణ సాధన కోసం అలుపెరగకుండా పోరాడిన ఉద్యమకారులందరికీ ఇది శుభసంకేతం. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర నాయకులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తలపెట్టిన 'మండల యాత్ర'ను విజయవంతం చేసేందుకు సిద్ధం కావాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 584 మండలాలను సందర్శించి, ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించే దిశగా ఈ యాత్ర సాగుతోంది. **ఉద్యమ హామీల అమలు కోసం ఐక్య పోరాటం:** తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఇంకా పూర్తిగా అమలు కాలేదు. ఈ నేపథ్యంలో ఉద్యమకారులందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. డా. చీమ శ్రీనివాస్ తమ యాత్ర ద్వారా ఈ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వాటిని అమలు చేయించడానికి కృషి చేస్తున్నారు. మనందరం ఆయనకు అండగా నిలబడి, ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి. **మహబూబాబాద్ జిల్లాలో సెప్టెంబర్ 13 నుండి యాత్ర ప్రారంభం:** ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలోని 18 మండలాల నాయకులకు ముద్దసాని వెంకటేశ్వర్లు ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ మండల యాత్ర సెప్టెంబర్ 13వ తేదీ నుండి మహబూబాబాద్ జిల్లాలో ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా, జిల్లా, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకురాళ్లు, మరియు వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు అందరూ తమ మండలాల్లోకి వస్తున్న డాక్టర్ శ్రీనివాస్‌కి ఘన స్వాగతం పలికి, యాత్రను విజయవంతం చేయాలని కోరారు. **సమస్యల పరిష్కారానికి సంకల్పం:** ఈ యాత్ర కేవలం ఒక ప్రచారం కాదు, ఇది మన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఒక అవకాశం. మన మండలాలకు వస్తున్న మన నాయకుడికి స్వాగతం పలికి, మన సమస్యలను తెలియజేసి, ఆయన పోరాటానికి మద్దతు తెలుపుదాం. అందరం కలిసి ఐక్యంగా నిలబడితేనే మన హక్కులు, హామీలు నెరవేరుతాయి అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు తెలిపారు.

# తిరుమల కాలనీలో వినాయకునికి ప్రత్యేక పూజలు

**గణపతి నిమర్జనం కార్యక్రమలో ముదిరాజ్ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 06:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ తిరుమల కాలనీ షాద్నగర్ వినాయక పూజా కార్యక్రమం నిమజ్జనానికి పిలుపుమేరకు తాలూకా ముదిరాజ్ సంఘం సభ్యులు మరియు ముదిరాజ్ గౌరవాధ్యక్షులు అందే పైలయ్య ముదిరాజ్,చెట్ల జంగయ్య ముదిరాజ్, సంఘం గౌరవ సలహాదారుడు అనంత ముదిరాజ్, మాజీ కౌన్సిలర్, ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఐ న్యూస్ శ్రీశైలం ముదిరాజ్, కోశాధికారి కొండ యాదయ్య ముదిరాజ్, తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ ,ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్, రిపోర్టర్ నీరటి శివ ముదిరాజ్ కృష్ణయ్య, మంగ రాఘవేందర్, కార్తీక్ వర్మ అభి గణనాథులకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



# హిందూ ధర్మం మనందరి కర్తవ్యం

- ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని కాపాడాలి
- రామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో, తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం),సెప్టెంబర్6:** హిందూ ధర్మం మనందరి కర్తవ్యం ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని కాపాడాలని శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొర్రూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గణపతి నిమజ్జనం సందర్భంగా శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో పలు యూత్ అసోసియేషన్లకు అవార్డుల ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో బేడ (బుడగ) జంగాల అయ్యప్ప యూత్,పార్క్ బజార్ యూత్ అసోసియేషన్, మరియు ఏకదంతాయ యూత్ అసోసియేషన్ సభ్యులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో ప్రతినిధి జర్నలిస్ట్ పస్తం సాంబ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ…భక్తి భావం పెరగడానికి ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. బేడ బుడగ జంగాల యూత్ కమిటీలు గణపతి నవరాత్రి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. "ఐకమత్యమే మహాబలం" అని చెబుతూ, అందరూ కలిసికట్టుగా ఉండి ధర్మాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లం రాకేష్ (క్యాషియర్), తూర్పాటి మహేష్ (మేనేజ్‌మెంట్), కిన్నెర చిన్న గురవయ్య,8వ వార్డు మాజీ కౌన్సిలర్ నర్కుటి గజానందు,వివిధ యూత్ అసోసియేషన్ల సభ్యులు పాల్గొన్నారు.







# లంబోదర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో, తొర్రూరు ప్రతినిధి (సాంబ పస్తం),సెప్టెంబర్6:** తొర్రూరు పట్టణంలోని సాయి నగర్, గల్లి నెంబర్ 9లోని లంబోదర కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కమిటీ నిర్వాహకులు తూర్పాటి శ్రీను అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో, పది రోజుల పాటు కొనసాగిన పూజల అనంతరం 11వ రోజున వినాయక నిమజ్జనం నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి 'తొలి అక్షరం' రాష్ట్ర బ్యూరో ప్రతినిధి, జర్నలిస్ట్ పస్తం సాంబ తమ సతీమణి లక్ష్మితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పస్తం సాంబ మాట్లాడుతూ…..గత సంవత్సరం నుంచీ లంబోదర కమిటీ సభ్యులు హిందూ ధర్మాన్ని కాపాడటంలో చూపుతున్న చొరవను, యువతలో భక్తి భావాన్ని పెంపొందించడానికి వారు చేస్తున్న కృషిని అభినందించారు. కమిటీ నిర్వాహకులు తూర్పాటి శ్రీను, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కమిటీ నిర్వాహకులు తూర్పాటి శ్రీను మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం ఇలాగే వినాయకుడిని ప్రతిష్ఠిస్తామని, హిందూ ధర్మాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తూర్పాటి భాస్కర్, పస్తం సాయి,తూర్పాటి క్రిష్,తూర్పాటి సాయి ప్రసాద్, సిహెచ్ రవి,అలాగే 3వ వార్డు మాజీ కౌన్సిలర్ తూర్పాటి రవి తదితరులు పాల్గొన్నారు.



# ఎల్పీజీ ధరల్లో భారీ తగ్గుదల

- వినియోగదారులకు, వ్యాపారులకు శుభ సూచకం
- ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),సెప్టెంబర్6:** ఇటీవల జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం గ్యాస్ వినియోగదారులకు, హాస్పిటాలిటీ రంగానికి, గ్యాస్ డీలర్లకు ఎంతో ఉపశమనం కలిగించే చారిత్రక నిర్ణయం తీసుకుందనీ ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… ఎల్పీజీ సిలిండర్లు, స్టౌవులు, రబ్బరు పైపులపై జీఎస్టీని భారీగా తగ్గించడం ద్వారా, వంట గదిలో ఉపయోగించే అన్ని వస్తువుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఏర్పడింది అని అన్నారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా సామాన్య ప్రజల నుంచి వ్యాపారుల వరకు అందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది అని పేర్కొన్నారు. ప్రధాన నిర్ణయాలు వాటి ప్రభావాలు జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలు ఎల్పీజీ వినియోగంపై బహుముఖ ప్రభావం చూపుతాయనీ తెలిపారు. **ముఖ్యమైన మార్పులు వాటి ప్రయోజనాలు: కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్లపై జీఎస్టీ తగ్గింపు:** ఇంతకుముందు 18 శాతం ఉన్న కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల జీఎస్టీని 5శాతం కి తగ్గించడం ఒక కీలక నిర్ణయం. హెూటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ యూనిట్లు వంటి హాస్పిటాలిటీ రంగానికి ఇది ఒక పెద్ద ఊరట. దీనివల్ల వారి నిర్వహణ ఖర్చులు తగ్గి, వినియోగదారులకు మెరుగైన ధరలకే సేవలు అందించడానికి వీలవుతుంది. **సిలిండర్లు, స్టౌవులు, పైపులపై జీఎస్టీ తగ్గింపు:** ఖాళీ లేదా నిండిన సిలిండర్లు, స్టౌవులు, రబ్బరు పైపులపై కూడా జీఎస్టీని 18శాతం నుండి 5శాతం కి తగ్గించారు. ఈ నిర్ణయం గ్యాస్ డీలర్లకు, రీ-ఫిల్లింగ్ యూనిట్లకు ఎంతో లాభదాయకం. అంతేకాకుండా, కొత్తగా వంటగది సెటప్ చేసుకునే వారికి, పాత పరికరాలు మార్చుకునే వారికి ఖర్చు బాగా తగ్గుతుంది. భద్రతకు సంబంధించిన రబ్బరు పైపుల ధర తగ్గడం వల్ల వినియోగదారులు సురక్షితమైన పరికరాలను అందుబాటు ధరలో కొనుగోలు చేయగలుగుతారు. **వివిధ రంగాలపై సానుకూల ప్రభావం:** ఈ పన్ను తగ్గింపు నిర్ణయాలు పలు రంగాలపై సానుకూల ప్రభావం చూపుతాయి **గృహ వినియోగదారులకు:** గృహ వినియోగదారుల కోసం ఉద్దేశించిన 14.2 కేజీ డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్‌పై జీఎస్టీని 5శాతం వద్ద యథాతథంగా కొనసాగించారు. ఇది సాధారణ కుటుంబాలకు వంట ఇంధన ఖర్చును పెంచకుండా చూస్తుంది. అలాగే, స్టౌవులు, పైపులపై పన్ను తగ్గడం వల్ల కొత్తగా కనెక్షన్ తీసుకునే వారికి ఆర్థిక భారం తగ్గుతుంది. **హాస్పిటాలిటీ రంగానికి:** కమర్షియల్ ఎల్పీజీపై పన్ను తగ్గడం వల్ల హెూటళ్లు, రెస్టారెంట్ల వంటి వ్యాపార సంస్థల నిర్వహణ ఖర్చు తగ్గుతుంది. ఇది ఆహార ధరలు తగ్గడానికి దారితీసి, చివరికి వినియోగదారులకే మేలు చేస్తుంది. **వ్యాపారులు, పరిశ్రమలకు:** సిలిండర్లు, స్టౌవులు, పైపులు వంటి అన్ని అనుబంధ ఉత్పత్తులను ఒకే జీఎస్టీ శ్లాబ్ (5శాతం) కిందకు తీసుకురావడం వల్ల వ్యాపార లావాదేవీల్లో ఏకరూపత వస్తుంది. దీనివల్ల సరఫరా గొలుసులో పారదర్శకత, సామర్థ్యం పెరుగుతాయి. **ప్రభుత్వ లక్ష్యాలు, దూరదృష్టి:** ఈ నిర్ణయం ప్రభుత్వం,ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వంటి పథకాలకు అనుగుణంగా ఉంది. శుభ్రమైన ఇంధనాన్ని ప్రోత్సహించడం, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి లక్ష్యాలను ఈ పన్ను తగ్గింపు బలపరుస్తుంది. గ్యాస్ సంబంధిత వస్తువుల న్నింటిపైనా ఒకే రకమైన పన్ను రేటు విధించడం వల్ల పాలసీ పరంగా ఇది ఒక సముచితమైన, దూర దృష్టితో కూడిన అడుగు. ఈ పన్ను తగ్గింపు నిర్ణయం దేశవ్యాప్తంగా ఎల్పీజీ వినియోగాన్ని పెంచే దిశగా ఒక చారిత్రక అడుగు. ఇది వినియోగదారులకు, వ్యాపారులకు, పరిశ్రమలకు, మరియు గ్యాస్ డీలర్లకు ఒకేసారి లబ్ధి చేకూరుస్తుంది. ఈ నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల శ్రేయస్సుకు దోహదపడటమే కాకుండా, స్వచ్ఛమైన ఇంధన వినియోగానికి ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఈ కీలక సంస్కరణ చేపట్టిన భారత ప్రభుత్వానికి,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా తరపున జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేయడం ఈ నిర్ణయం ప్రాముఖ్యతను స్పష్టం చేస్తుంది. ఇది నిజంగా ఒక ప్రజా సంస్కరణగా చెప్పవచ్చు.



# బాయ్ బాయ్ గణేష...

● ఘనంగా ఆర్ఎస్ ప్లాజా వినాయకుడి నిమజ్జన కార్యక్రమ ర్యాలీ ● ప్రతి గణేశుడి పండగకు తనకంటూ ఒక ప్రత్యేక మార్కును వేసుకున్న రేసు సత్తిరెడ్డి ● ప్రత్యేక ఆకర్షణగా కర్ణాటక లేడీ బ్యాండ్ రాజమండ్రి ఒగ్గు విన్యాస కళాకారుల ప్రదర్శన ● బాంబులతో పట్టణం మొత్తం మారుమోగేలా ఆర్ఎస్ ప్లాజా కమిటీ నిమజ్జన కార్యక్రమ ఉత్సవాలు





తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 6: మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభ యాత్ర కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో వినాయక సన్నిధిలోని నవరాత్రులు పూజించినటువంటి బొజ్జ గణపయ్య చేతిలో లడ్డూలు మరియు హుండీ పాట మీని లక్కీ డ్రా లాంటి కార్యక్రమాలతో ప్రారంభించి ఘనంగా విగ్నేశ్వరుడి శోభాయాత్రను ప్రారంభించారు ఈ శోభాయాత్ర లో ప్రత్యేక ఆకర్షణగా వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులను పిలిపించారు అందులో కర్ణాటక లేడీ బ్యాండ్ కళాకారులు రాజమండ్రి నుంచి ఒగ్గు విన్యాస కళాకారులు కోలాటం వేసే ఆడపడుచులు పెద్దలు యువకులు ఆర్ఎస్ ప్లాజా కమిటీ సభ్యులతో అంగరంగ వైభవంగా బాంబు మోతలతో మరిపెడ బంగ్లా మారుమోగేలా గణేశుడి శోభయాత్ర జరిగింది కళాకారులకు వచ్చిన గణేశుడి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సమృద్ధిగా పులిహోర మరియు వాటర్ సదుపాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ ఆర్ఎస్ ప్లాజా బృందం చాలా జాగ్రత్తలు పాటించారు అదేవిధంగా పోలీసులు సూచించినటువంటి ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎవరికి ఎలాంటి ఇబ్బందిని కలిగించకుండా అంగరంగ వైభవంగా గణేషుడి శోభాయాత్రను జరిపించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ డైరెక్టర్ రేసు సత్తిరెడ్డి కమిటీ సభ్యులు కాలనీవాసులు మరిపెడ బంగ్లా వాసులు వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రజలు పాల్గొన్నారు

## ఎరువలని అధిక ధరలు అమ్ముతునరాని అగ్రికల్చర్ ఆఫీసర్ దృష్టికి బీజేపీ



తొలి అక్షరం/యాదాద్రి వలిగొండ, సెప్టెంబర్,06: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎరువుల దుకాణం వారు యూరియాను అధిక రేట్లకు ఇస్తున్నారని విషయం తెలుసుకొని మండల ఏవో గారి దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడడం జరిగింది. అలాంటివి ఏమన్నా ఉంటే తక్షణమే చర్యలు తీసుకుంటామని బిజెపి నాయకులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు లింగస్వామి, సిఎన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు కృష్ణ, తానేష, శ్రీనివాస్, నరసింహ, రాములు, పద్మా రెడ్డి, రామ నర్సు, ఆనందు, నాగరాజు, లింగస్వామి, దయాకర్, సైదులు రెడ్డి, హరికృష్ణ , మరియు రైతులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వినాయకుడి నిమజ్జనాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య







తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 06:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పలు వినాయకుల నిమజ్జనాల వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని బ్యాంకు నగర్ కాలనీ,మారెమ్మ ఆలయ కాలనీ, శివాజీ యూత్ అసోసియేషన్, ఓల్డ్ సిటీ యూత్ అసోసియేషన్ , శాంతినగర్ అసోసియేషన్ , వినాయకుల నిమజ్జనాలలో బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరివెంటా వినాయక భక్తులు, మహిళలు, నాయకులు, గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చారు. నియోజకవర్గ ప్రజలు అందరినీ చల్లగా చూడాలని వినాయకుల పూజలలో కోరుకున్నారు.



# పేదలకు సొంతిల్లు కల నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఘనంగా అప్పారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం**

**ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





తొలి అక్షరం/నందిగామ, సెప్టెంబర్ 06: రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, పేదలకు గృహ భద్రత కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ...గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినా, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను పదేళ్లు మోసం చేసింది.ఇప్పుడు ప్రజల ఆశయాలు నెరవేర్చే కాలం వచ్చింది. ఇప్పటివరకు 7 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేయడం, రైతు రుణమాఫీ చేయడం, సన్నబియ్యం అందించడం, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటివి సాధించిన విజయాలు ప్రజా ప్రభుత్వం అని చెప్పారు.అప్పారెడ్డిగూడలో మొత్తం 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 9 ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని, పూర్తైన నాలుగు ఇండ్లను శనివారం గృహప్రవేశం చేయించామని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో మూడు విడతల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ...సొంతిల్లు అనేది పేదల కల. ఆ కలను వాస్తవం చేయడమే ఇందిరమ్మ పథకం లక్ష్యం. ప్రతి అర్హుడి ఇంటి గుమ్మానికి ఈ పథకం చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...ప్రజల ఆశీర్వాదమే కాంగ్రెస్ బలం.పేదల కోసం ఇచ్చిన హామీలను నిజం చేయడం ద్వారా ప్రజలకు మేము ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు.షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ...అప్పారెడ్డిగూడలో పేదల కలలు నేడు నిజమయ్యాయి. ఈ గ్రామంలో ప్రారంభించిన ఇండ్లు ప్రతి కుటుంబానికి గృహ భద్రత కల్పించే దిశగా ముఖ్య అడుగని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, హౌసింగ్ పీడీ నాయక్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ...ఇది మా జీవితంలో మరపురాని రోజు.ఎన్నాళ్లుగానో ఎదురుచూసిన ఇల్లు కల ఇప్పుడు నెరవేరింది. ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## సంగారెడ్డిలోని శివాజీ నగర్ మహిళలను అభినందించిన తూర్పు జయప్రకాష్ రెడ్డి

**డా.కూన వేణుగోపాలకృష్ణ తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు.**



తొలి అక్షరం/సంగారెడ్డి సెప్టెంబర్ 06 : తెలంగాణరాష్ట్రసాంప్రదాయబద్ధంగా జరుపుకున్న వినాయక చవితి పురస్కరించుకొని రాష్ట్ర యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళలకు ముగ్గుల పోటీలు,కూచిపూడి లాంటి సంప్రదాయ నృత్యాల పోటీలు, నిర్వహించి పోటీల్లో గెలుపొందిన మహిళలకు చిన్నారులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి అధ్యక్షులు డా.కూనవేణుగోపాలకృష్ణ హాజరై బహుమతులు ప్రధానం చేసి ఈ సందర్భంగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి శివాజీ నగర్ మహిళలను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది, తెలంగాణ రాష్ట్రంలో సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలు వినాయక చవితి అని, వినాయక చవితి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సాంప్రదాయాన్ని సంస్కృతిని కాపాడే విధంగా మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొని,ముగ్గులు వేసి,చిన్నారి చిన్నారులు కూచిపూడి భరతనాట్యం లాంటి సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించి కన్నుల పండుగగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు, అదేవిధంగా ప్రతి ఏడూ జరుపుకునే సాంప్రదాయ వినాయక చవితివేడుకలకు ప్రాతినిధ్యం వహించిన యువతీ యువకులను సంపూర్ణంగా అభినందిస్తున్న అన్నారు, మహిళలు మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ సమాజానికి స్ఫూర్తిగా ఉండే విధంగా సంకల్పంతో కంకణ బదులు కావాలన్నారు, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని దేశ ప్రగతికి మూలం మహిళలే భవిష్యత్ తరాల్లో మహిళా స్ఫూర్తి ప్రదాతలు జగతికి మూలం మహిళలే అని అభివర్ణిస్తూ ప్రత్యేకంగా శివాజీ నగర్ మహిళను మరోసారి మనస్ఫూర్తిగా విగ్నేశుడి కరుణాకటాక్షాలు నిండుగా ఉండాలని అభినందించడం జరిగింది, అనంతరం రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు, ప్రముఖ సామాజిక ఉద్యమ సారధి డా.కూన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయాలు గల చరిత్ర ప్రఖ్యాతిగాంచిన రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమని అన్ని రంగాలలో మహిళలు ముందుంటూ నేడు సంగారెడ్డి శివాజీ నగర్ లో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రుల సందర్భంగా మహిళలు ముగ్గులు వేసి, చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు కూచిపూడి భరతనాట్యం లాంటి సంప్రదాయ నృత్యాలతో తెలుగు సంస్కృతి సాంప్రదాయం వట్టిపడే విధంగా ముస్తాబై భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ద్వారా ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్న అన్నారు, తరచూ నేటి సమాజంలో పొద్దున లేస్తే రాత్రి వరకు బిజీ బిజీగా ఉండే మహిళలు యువతీ యువకులు నేడు తెలంగాణ సాంప్రదాయ పండుగలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక స్ఫూర్తిని కలిగించే విధంగా మహిళలు యువతి యువకులు చిన్నారులు అందరూ కలిసి వినాయక నవరాత్రుల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భారత సంస్కృతిని నలుమూలల పలు దేశాలకు చాటు చెప్పే విధంగా కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమన్నారు, భవిష్యత్తులో కూడా మహిళలు యువతీ యువకులు కంకణ బద్ధులై భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునే విధంగా ప్రపంచ దేశాలు హర్షించే విధంగా సాంప్రదాయ పండుగలు నిర్వహించుకోవాలన్నారు, కులమతాల అతీతంగా సమిష్టిగా సంకల్పంతో భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలు గర్వించే విధంగా సాంప్రదాయ పండుగలను చేపట్టాలన్నారు, వినాయక చవితి నవరత్నులు సందర్భంగా రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో సుఖ సంతోషంగా సుభిక్షంగా ఉండాలని విఘ్నేషుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. ఏర్పాటు చేసిన యువజన సంఘాల సమితిని, మహిళలను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కూన సంతోష్,వెన్న చక్రేశ్వర్,బంటి, బబ్బులు,కిట్టు,భాను, కార్తీక్, శ్రీ చరణ్,సన్నీ,శాలిని,సుస్మిత, నాగరాణి, సంతోషి, మాధవి,ఉమా, చిన్నారి చిన్నారులు ప్రజలు భక్తులు పాల్గొని కార్యక్రమం దిగ్విజయం చేయడం జరిగింది.

## నారాయణ్ ఖేడ్‌లో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు భవాని నరసింహాచారి.**

**మాజీ ఎంపీటీసీ దాము బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.**

తొలి అక్షరం/సంగారెడ్డి సెప్టెంబర్ 06 : శంకరంపేట్(అ) పట్టణంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మరియు నారాయణఖే నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక మోసం చేస్తుందని అలాగే స్థానికంగా ఎంపీ మరియు ఎమ్మెల్యే నియోజకవర్గనీ అభివృద్ధి చేస్తామని చెప్పి పదవులు పొంది అభివృద్ధి చేయకా పోగా మహిళలను అవమానిస్తున్నారని భావించి..ఈ నారాయణఖేడ్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితోనే అభివృద్ధి చెందుతుందని.గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.చేరిన వారిలో హరి కిషన్,యాదగిరి,స్వరూప, రేఖ,విట్టల్, రోషి రెడ్డి, మల్లన్న,వీరితోపాటు వీరి అనుచరులు సుమారు 200 మందినారాయణ్ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ రమేష్, కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యాదుల,చైర్మన్ సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్, వైస్ చైర్మన్ కోణం అంజయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, మాజీ ఎంపీటీసీలు యాకూబ్, వెంకటేశం, మాజీ సర్పంచులు శంకరయ్య, పాల్గొన్నారు.